క్లుప్తంగా

గోరింటాకుతో మహిళల సందడి



గోరింటాకుతో మహిళలు

ఆసిఫాబాద్అర్బన్: ఆషాఢమాసం సందర్భంగా మహిళలు గోరింటాతో సందడి చేస్తున్నారు. ప్రతీ ఏడాది ఆషాఢ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీ. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శివకేశవ మందిర్ కాలనీలో తాటిపల్లి పరివార్ ఆధ్వర్యంలో గోరింటాకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గౌరీదేవి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలు ఒకరికొకరు గోరింటాకు పెట్టుకున్నారు.

రోడ్డు చిత్తడి కాకుండా చర్యలు



మొరం పోయిస్తున్న పంచాయతీ కార్యదర్శి

సాక్షి ఎఫెక్ట్..

దహెగాం: వర్షాకాలం వచ్చిందంటే చాలు మండల కేంద్రంలో రోడ్లు చిత్తడిగా మారుతున్నా యి. దీంతో శుక్రవారం 'సాక్షి' లో 'చిత్తడిగా రోడ్లు' శీర్షికన కథనం ప్రచురితం కావడంతో పంచాయతీ కార్యదర్శి ప్రణీత్‌బాబు స్పందించారు. చిత్తడిగా గుంతలు పడ్డ చోట మొ రం పోయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురుగు నీరు నిల్వ లేకుండా చూ డాలని ప్రజలకు సూచించారు. ఇంటి పరి సరా ల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా చూసుకోవాలన్నారు. రోడ్లపై బురద కాకుండా మొరం పో యడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

'పీఎం జుగా'పై అవగాహన

లింగాపూర్: ఏజెన్సీ ప్రాంతాల్లోని గిరిజన గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం జుగా పథకంపై శుక్రవారం మండలంలోని గుమ్నూర్, కంచన్‌పల్లి గ్రామాల్లో కళాజాత బృందాల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. డిప్యూటీ తహసీల్దార్ పెద్దిరాజు, ఎంపీడీవో రామచందర్, ఆర్ఐ ప్రదీప్, ఏపీఎం తిరుపతి, సీఆర్పీ బుచ్చిరాం, సంజీవ్, పంచాయతీ కార్యదర్శి బారిక్‌రావు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

కెరమెరి: పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని వైద్యాధికారి రియాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. బిడ్డ పుట్టే వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతీ నెల వైద్య పరీక్షలతో పాటు రక్త పరీక్షలు తప్పనిసరిగా చేయించాలన్నారు. ఆకుకూరలు, కూరగాయలు అధికంగా తీసుకోవాలని, ప్రొటీన్స్, విటమిన్స్ ఉండే ఆహారం తీసుకోవడం మేలన్నారు. హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు ఉన్నారు.

'మహిళలకు అండగా షీటీం'

ఆసిఫాబాద్‌రూరల్: మహిళలకు షీటీం అండగా ఉంటుందని షీటీం ఏఎస్సై సునీత అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మహిళలు, యువతకు షీటీం అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ మహిళలు హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైంలకు గురైతే వెంటనే షీటీంను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో షీటీం సభ్యులు రమాదేవి, స్వప్న, శ్రీనివాస్, హెచ్ఎం విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉద్యోగాల నియామకంపై స్పష్టత లేదు'

ఆసిఫాబాద్అర్బన్: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, ఉద్యోగాల నియామకంలపై నేటికీ ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదని ప్రజా సంఘాల నాయకులు ఆరోపించారు. చలో హైదరాబాద్ సెక్రటేరియట్ కార్యక్రమం నేపథ్యంలో పోలీసులు శుక్రవారం జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ, బీఆర్ఎస్, ఏఐవైఎఫ్ నాయకులను ముందస్తు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఏఐవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మకూరి చిరంజీవి, బీఆర్ఎస్ నాయకులు తణుకు శ్రావణ్, విద్యార్థి నాయకులు అయ్యూబ్‌ఖాన్ ఉన్నారు.

బీఎల్‌వోలకు అవగాహన

చింతలమానెపల్లి: మండలంలోని బాలాజీ అనుకోడ రైతువేదికలో శుక్రవారం బూత్ స్థాయి అధికారుల జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సబ్‌కలెక్టర్ శ్రద్ధాశుక్లా కార్యక్రమంలో పాల్గొని బీఎల్‌వోలకు అవగాహన కల్పించారు. ఓటరు నమోదు, ఓటర్ జాబితా నుంచి తొలగింపు, ఓటరు జాబితాలో మార్పులపై వివరించారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు

- 56 బడులకు 6,268 నోట్‌పుస్తకాలు పంపిణీ
- తల్లిదండ్రులకు తగ్గిన ఆర్థిక భారం



నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఈవో ఆడే ప్రకాశ్ (ఫైల్)

కెరమెరి: సర్కారు బడుల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే మధ్యాహ్న భోజనం, ఉచిత ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందిస్తుండగా, ఉన్నత పాఠశాలలకు రెండేళ్ల నుంచి రాత పుస్తకాలు అందజేస్తున్నారు. తాజాగా ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ అందించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలకు రాత పుస్తకాలు చేరాయి. హెచ్ఎంలు విద్యార్థుల సంఖ్య ఆధారంగా నోటు పుస్తకాలు తీసుకున్నారు. 1, 2 తరగతుల వారికి ఒక్కొక్కరికి 3, మూడో తరగతికి 4, నాలుగో తరగతికి 5, ఐదో తరగతికి 6 నోట్‌పుస్తకాలు అందజేశారు.

ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు..

మండలంలోని మొత్తం ప్రభుత్వ పాఠశాలలు 56 ఉండగా.. పాఠశాలల ప్రారంభానికి ముందే మూడు ఉన్నత పాఠశాలలకు రాత పుస్తకాలు నేరుగా అందించారు. మిగిలిన 53 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఎమ్మార్సీ కార్యాలయం నుంచి అందించారు. మొత్తం 6,268 రాత పుస్తకాలను అందించగా వాటిలో సింగిల్‌రూల్ (100 పేజీలు) 1264, స్క్వైర్ రూల్ 632, సింగిల్ రూల్ (200 పేజీలు) 2186, ప్లేన్ రూల్ 1093, వన్‌సైడ్ రూల్ 1093 ఉన్నాయి. గతేడాది 6 నుంచి 10వ తరగతి వరకు ఒక్కో విద్యార్థికి 7 నోటు పుస్తకాల చొప్పున ఉచితంగా పంపిణీ చేశారు. ఈ ఏడాది ప్రాథమిక పాఠశాలల్లో సైతం 1 నుంచి 5వ తరగతుల వరకు చదువుతున్న 2765 మంది విద్యార్థులకు అందిస్తున్నారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థికభారం తప్పింది.

పూర్తిస్థాయిలో వినియోగించాలి

నోటు పుస్తకాలను విధిగా విద్యార్థులకు పంపిణీ చేయాలి. ఏ తరగతికి ఎన్ని నోట్స్ పంపిణీ చేయాలి అనే విషయాలను గతంలోనే ప్రధానోపాధ్యాయులకు వివరించాం. విద్యార్థులు వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. ఉపాధ్యాయులు ప్రతీరోజు నోట్‌బుక్స్‌లో క్రమం తప్పకుండా రాయించాలి.

– ఆడే ప్రకాశ్, ఎంఈవో

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

- కలెక్టర్ వెంకటేశ్ దోత్రే



కాగజ్‌నగర్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ దోత్రే, పక్కన సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా

కాగజ్‌నగర్‌టౌన్: విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. కాగజ్‌నగర్‌లోని మండల పరిషత్ సర్‌సిల్క్ పాఠశాలలో శుక్రవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఇన్‌స్పైర్ మానక్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ నేర్చుకోవడం కేవలం సైంటిస్ట్, ఇంజినీర్లు కావడం కోసమే కాదన్నారు. తాను సైన్స్ విద్యార్థి అయినా సివిల్ సర్వీసెస్‌ను ఎందుకు ఎంచుకున్నావని ఇంటర్వ్యూలో అడిగారని, సమస్యల పరిష్కారానికి శాస్త్రీయ దృక్పథం ఉపయోగపడుతుందని చెప్పడంతో బోర్డు సభ్యులు సంతృప్తి చెందినట్లు గుర్తుచేశారు. జిల్లాలోని 6 నుంచి 12వ తరగతి విద్యార్థులకు ఐడియా కాంపిటీషన్ నిర్వహించి, ప్రతీ పాఠశాల నుంచి ఐదుగురు ప్రతిభ గల విద్యార్థులను ఎంపిక చేయాలన్నారు. సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లా మాట్లాడుతూ తాను కూడా ఇన్‌స్పైర్ మెరిట్ స్కాలర్‌షిప్ ద్వారా పీజీ చదివినట్లు గుర్తు చేశారు. అనంతరం ఇన్‌స్పైర్‌కు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి కటుకం మధుకర్, ఎంఈవో ప్రభాకర్, రిసోర్స్‌పర్సన్ తిరుపతయ్య, ఎఫ్ఏవో దేవాజీ, దుర్గాప్రసాద్, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివరాలు సమర్పించాలి

ఆసిఫాబాద్‌రూరల్: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, ఆశ్రమాలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో నాణ్యమైన కోడిగుడ్లు అందించేందుకు అవసరమైన వివరాలు సమర్పించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారితో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆరు నెలలు, సంవత్సరానికి ఎంతమేరకు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కోడిగుడ్లు అవసరం ఉంటాయో గుర్తించాలన్నారు. టెండర్లు పిలిచి సరఫరా చేస్తామని తెలిపారు. అలాగే గురుకులాలు, ఆశ్రమాల్లో వసతులపై సమీక్షించాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్, డీటీడీవో రమాదేవి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి..

ఆసిఫాబాద్: జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి సారించాలని కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీవో లోకేశ్వర్ రావుతో కలిసి జిల్లాలోని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, హౌజింగ్ ఇంజనీర్లు, పంచాయతీ కార్యదర్శులు, వైద్యాధికారులు, వ్యవసాయాధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 4,200 దరఖాస్తులను పరిష్కరించాలన్నారు. వనమహోత్సవంలో భాగంగా జిల్లాకు కేటాయించిన 51 లక్షల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. మారుమూల ప్రాంతాల్లోని నెలలు నిండిన గర్భిణులను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డీఆర్‌డీవో దత్తారావు, డీపీవో భిక్షపతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి రమాదేవి, వ్యవసాయ శాఖ ఏడీ మిలింద్, హౌజింగ్ పీడీ వేణుగోపాల్, అధికారులు పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమాన అవకాశాలు..

కాగజ్‌నగర్‌టౌన్: సమాజంలోని అన్ని వర్గాలకు అన్ని రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తున్నట్లు కలెక్టర్ వెంకటేశ్ దోత్రే అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎస్పీఎం క్లబ్‌లో జేకే పేపరు మిల్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రైసైకిల్ పంపిణీ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక, సంక్షేమం పట్ల మిల్లు యాజమాన్యం నిబద్ధతను చాటిందని అభినందించారు. అనంతరం 20 మంది దివ్యాంగులకు మోటారు ట్రైసైకిళ్లను పంపిణీ చేశారు. ఎస్పీఎం సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆందోళన



రోడ్డుపై నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

బెజ్జూర్: మండలంలోని బెజ్జూర్, సోమిని, సుస్మిర్ గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని సోమిని గ్రామానికి చెందిన ప్రజలు శుక్రవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నైతం రాజు మాట్లాడుతూ గ్రామానికి రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఏటా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. అత్యవసర సమయంలో కనీసం అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణులను ఎడ్ల బండి, డోలి కట్టి బెజ్జూర్ ఆస్పత్రికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు. అడవి మధ్యలో రెండు ఒర్రెలు ఉండటంతో చిన్నపాటి వర్షానికే ఉప్పొంగి చుట్టుపక్కల గ్రామాలతో సంబంధాలు తెగిపోతున్నాయని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ ఆత్రం సాయన్న, గ్రామస్తులు ఎలాది చంద్రశేఖర్, గ్రామ పటేల్ అలం పెంటయ్య, రామన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల రాస్తారోకో..

కాగజ్‌నగర్‌రూరల్: రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని విద్యార్థులు కాగజ్‌నగర్– దహెగాం రోడ్డుపై పట్టణంలో రాస్తారోకో చేపట్టారు. మండలంలోని అందవెల్లి –భట్టుపల్లి గ్రామాల మధ్య రోడ్డుపై గుంతలు పడి అధ్వానంగా మారడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు పేర్కొన్నారు. రెండు గంటల పాటు రాస్తారోకో చేపట్టడంతో ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. తహసీల్దార్ మధుకర్, ఎంపీడీవో కోట ప్రసాద్ అక్కడికి చేరుకుని విద్యార్థులను సముదాయించారు. రెండు రోజుల్లో మరమ్మతులు చేస్తామన్నారు. రూరల్ ఎస్సై సందీప్, ఈస్‌గాం ఎస్సై కల్యాణ్‌లు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

తాగునీటి పైపులైన్‌కు మరమ్మతులు



పైపు లీకేజీకి మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని ఎల్లాగౌడ్‌తోట సమీపంలోని మంచినీటి వాటర్ ట్యాంక్ వద్ద పైపు లైన్ వాల్వ్ పగిలిపోవడంతో మూడురోజులుగా పట్టణంలోని పలు కాలనీల్లో మంచినీటి సరఫరా నిలిచిపోయింది. మున్సిపల్ సిబ్బంది పగిలిపోయిన వాల్వ్ వద్ద మరమ్మతులు చేస్తున్నారు. జేసీబీ సహాయంతో మట్టిని తీసి మోటారు సహాయంతో నీటిని తొలగించి మరమ్మతులు చేస్తుండడంతో పనుల్లో కొంత జాప్యం జరుగుతోంది. అధికారుల పర్యవేక్షణలోపం, ముందుచూపు కొరవడడంతోనే తరుచూ పట్టణంలో మంచినీటి సమస్య ఎదురవుతుందని ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌ను సంప్రదించగా శరవేగంగా పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ఆసిఫాబాద్‌రూరల్: మొక్కలతో కాలుష్యం నివారించవచ్చని వైద్య కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భావితరాలకు సహజ సిద్ధమైన గాలి అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సతీశ్, ఏపీవో బుచ్చయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్: వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని చేడ్వాయి గ్రామంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి ఈఈ ప్రభాకర్ రావు మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను రక్షించాలని సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో అల్బర్ట్, డీఈ భద్రయ్య, ఏపీఏ సతీశ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

భూవమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

రెబ్బెన: మొహరం సందర్భంగా మండలంలోని పుంజుమేరగూడలో గల భూవమ్మతల్లి దేవస్థానాన్ని గురువారం రాత్రి ఎమ్మెల్యే కోవ లక్ష్మి సందర్శించారు. మొహరం వేడుకల్లో భాగంగా చిన్న సరెగత్తు వేడుకలు నిర్వహించగా వేడుకలకు ఎమ్మెల్యే హాజరయ్యారు.

పీరీల ఊరేగింపు

కెరమెరి: ఈ నెల 6న నిర్వహించే మోహరం పండుగ పురస్కరించకొని శుక్రవారం పీరీల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మండలం కేంద్రంలోని ఎస్సీ కాలనీ, సుల్తాన్‌గూడ, బెస్తవాడల్లో బ్యాండు భాజాలతో ఊరేగింపు కొనసాగింది. ఎక్కడికక్కడ భక్తులు పూజలు చేసి మొక్కుకున్నారు. మలిదలు ఎక్కించారు.

'ప్లాట్ల నుంచి నాలా తీయడం సరికాదు'

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని వార్డు నం.6 కాపువాడలోని శివారు కాలనీవాసుల మురుగు నీరు వెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు కొంతమంది వినతిపత్రం అందజేయగా స్పందించిన కమిషనర్ శుక్రవారం జేసీబీ సహాయంతో నాలా తీసేందుకు కాలనీకి వెళ్లారు. కాగా అక్కడి యువకులు ప్లాట్ల నుంచి నాలాను తీయడం సరికాదని, శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌ను కోరారు. దీంతో కమిషన్ నాలా తీయకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

మెరుగైన విద్య అందించాలి

కౌటాల: ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని కాగజ్‌నగర్ ఏటీడీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని మొగడ్‌దగడ్ ఆశ్రమ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. ఎస్ఆర్పీ మడావి పోచాని, హెచ్ఎం రవీందర్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

'ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య'

కాగజ్‌నగర్‌రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందిస్తున్నామని కాగజ్‌నగర్ తహసీల్దార్ మధుకర్ అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి ప్రాథమిక పాఠశాలలో దాతలు రామిళ్ల రమేశ్, గడమల్ల లత సహకారంతో 115 మంది విద్యార్థులకు బెల్టులు, టైలను తహసీల్దార్ అందజేశారు.

స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలి

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలోని సిర్పూర్ పేపరు మిల్లులో జేకే యాజమాన్యం స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని విద్యార్థి, నిరుద్యోగ జేఏసీ కన్వీనర్ పొన్న రమేశ్ శుక్రవారం తెలిపారు. ఈ నెల 7న ఉదయం10 గంటలకు మిల్లు యాజమాన్యానికి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. నిరుద్యోగులు తరలిరావాలని కోరారు.

ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు పరిశీలన

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలో రోజురోజుకు రద్దీ అధికమవుతుండడంతో ట్రాఫిక్ సిగ్నల్స్‌ను ఏర్పాటు చేసేందుకు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ కూడళ్లను పరిశీలించారు. పట్టణంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తాలను పరిశీలించారు. డీఈఈ రమాదేవి, పట్టణ సీఐ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

బెజ్జూర్: అధిక ధరలకు ఎరువులు, విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ రామ్మోహన్, వ్యవసాయ విస్తరణ అధికారి నాగరాజు హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని దీక్షిత, సాయి సందీప్ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, తూకం యంత్రాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు, విత్తనాలను రైతులకు విక్రయించాలని సూచించారు. దీంతోపాటు షాపుల్లో స్టాక్ నిల్వ ధరల పట్టిక వివరాలు తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత



సెల్‌ఫోన్‌లను అప్పగిస్తున్న ఎస్సై మధుకర్

కెరమెరి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను గుర్తించి శుక్రవారం పోలీసులు బాధితులకు అప్పగించారు. మండల కేంద్రంలోని సయ్యద్ అమీరోద్దిన్, కదం సద్దు, జోడేఘాట్‌కు చెందిన టేకంవ సుంగు అనే యువకులు కెరమెరి మార్కెట్‌లో సెల్‌ఫోన్‌లు పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సీఈఐఆర్ ద్వారా సెల్‌ఫోన్‌లను గుర్తించి శుక్రవారం బాధితులకు అందజేశారు. ఎవరైన ఫోన్ పోగొట్టుకుంటే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్సై మధుకర్ సూచించారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడి బహిష్కరణ

ఆసిఫాబాద్అర్బన్: ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న కొంగ్ర బ్రహ్మయ్యను ఎమ్మార్పీఎస్ నుంచి బహిష్కరిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి గుండా థామస్, కోఇన్‌చార్జి మంత్రి మల్లేశ్, జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవ్‌రావులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని జగ్జీవన్‌రావ్ చౌక్ వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. జిల్లా నాయకుడు మహేష్, దూడల అశోక్, ఏముర్ల పోశం, కాంపల్లి రాజలింగం, నరేశ్, వెంకటేశ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు సంక్షేమ ఫలాలు అందేలా చూడాలి



కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు వినతిపత్రం అందజేస్తున్న ఐద్వా కేంద్ర కమిటీ సభ్యులు

ఆసిఫాబాద్అర్బన్: సంక్షేమ పథకాలు మహిళలకు అందేలా చూడాలని ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు ఆశలత కోరారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ వెంకటేశ్ దోత్రేకు శుక్రవారం వినతిపత్రం అందించారు. జిల్లావ్యాప్తంగా సంక్షేమ పథకాల అమలులో తీవ్ర జాప్యం జరుగుతుందని తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కేటాయింపులో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా మహిళా సంఘాలకు ఆన్‌లైన్ పేరుతో ఐదు నెలలుగా రుణాలు ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు వినోద, కార్యదర్శి అనిత, సహాయ కార్యదర్శి నంది పద్మ, ఉపాధ్యక్షులు మమతారాణి, సహాయ కార్యదర్శి షాహీన్ పాల్గొన్నారు.

సరిహద్దు గ్రామాల్లో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కెరమెరి: మండలంలోని తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలు నారాయణగూడ, పద్మావతి, ఇంద్రానగర్ గ్రామాల్లో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 40 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మాత్రలు అందించారు. కొందరికి రక్త పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, హెచ్ఏలు శంకర్, వసంత్, ఏఎఎం చాయా, ఆశ వర్కర్ చిత్రకళ ఉన్నారు.

కాంగ్రెస్ సభకు తరలిన నాయకులు



సభకు బయల్దేరి వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

బెజ్జూర్: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనానికి శుక్రవారం మండల కేంద్రం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎతున నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా హాజరవుతున్న సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీవర్ధన్, మాజీ సర్పంచ్ జగ్గాగౌడ్, మండల అధ్యక్షుడు శంకర్, విశ్వేశ్వర్ సామల రాజన్న, సురేశ్, రమేశ్ ఉన్నారు.

కౌటాల: హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, క్రియాశీల కార్యకర్తల సమ్మేళానికి కౌటాల మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు నికోడే గంగారాం, నాయకులు నాహీం, పోశం, భీంరావు, ధర్మయ్య, జ్యోతిరావు, వినోద్, కోటేశ్వర్, బండు తదితరులు పాల్గొన్నారు.

సాగులో నానో యూరియా వినియోగించాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో నాగరాజు

బెజ్జూర్: పంటల సాగులో నానో యూరియా ఎంతగానో ఉపయోగపడుతుందని ఏవో నాగరాజు అన్నారు. మండలంలోని పాపన్నపేట గ్రామంలో శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ నానో యూరియాతో పర్యావరణానికి మేలు చేకూరుతుందన్నారు. మట్టి, నీటి కాలుష్యం తగ్గుతుందని, పంట పెరుగుదల ఉంటుందని, నానో యూరియా పరిమాణం చాలా చిన్నదిగా ఉండడంతో మొక్కలు దీన్ని త్వరగా సంగ్రహిస్తాయని సూచించారు. యూరియా బస్తాకు బదులు ఒక నానో యూరియా 500 మి.లీ వినియోగించాలన్నారు.

కౌటాల: రైతులు పత్తి మొక్కలకు నానో యూరియా పిచికారీ చేస్తే నేరుగా పోషకాలు అందుతాయని ఏవో ప్రేమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నానో యూరియాపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ నానో యూరియాతో మొక్కల్లో ఎదుగుదల ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు అంజన్న, ఘనశ్యాం, రేష్మిత, తదితరులు ఉన్నారు.

ఘనంగా మాజీ సీఎం రోశయ్య జయంతి



రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీజీఎఫ్‌డీసీ సిబ్బంది

కాగజ్‌నగర్‌టౌన్: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ దివంగత కొనిజేటి రోశయ్య జయంతిని టీజీఎఫ్‌డీసీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అటవీ అభివృద్ధి సంస్థ డివిజన్ కార్యాలయంలో రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక సార్లు ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన ఘనత రోశయ్య సొంతమని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో టీజీఎఫ్‌డీసీ డివిజనల్ మేనేజర్ శ్రావణి, విజిలెన్స్ ప్లాంటేషన్ మేనేజర్ లక్ష్మారెడ్డి, మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేశ్ కుమార్, కాగజ్‌నగర్ రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ ఎడ్ల లక్ష్మణ్, జూనియర్ అసిస్టెంట్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రెబ్బెన: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయబ్ తహసీల్దార్ లలిత, ఆర్ఐలు ఉదయ్‌కుమార్, సౌమ్య సిబ్బంది ప్రేంకిరణ్, రమేశ్, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో..

బెల్లంపల్లి ఏరియా గోలేటి టౌన్‌షిప్‌లోని జీఎం కార్యాలయంలో శుక్రవారం సింగరేణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య జయంతి నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ విజయ భాస్కర్‌రెడ్డితో పాటు ఏరియా అధికారులు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్వోటూ జీఎం రాజమల్లు, డీజీఎంలు ఉజ్వల్‌కుమార్, మదీనాభాషా, ఫైనాన్స్ మేనేజర్ రవికుమార్, ఏరియా సర్వే అధికారి అఫ్సర్ పాషా, డీవైపీఎం రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.